# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY



విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567-8686861338



మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 2 VOLUME : 2 | సంచిక : 11 ISSUE NO : 11 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | శుక్రవారం, ఏప్రిల్ 04 2025 Friday,april,04,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-




## ఆ భూములపై సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: భట్టి

### కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తాం

/హైదరాబాద్,ఏప్రిల్3: కంచ గచ్చిబౌలి భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులను వెంటనే ఆపేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని ఆయన అన్నారు. కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామని తెలిపారు. కోర్టులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని చెప్పారు. ఈ భూముల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహ రించొద్దని పోలీసులను ఆదేశించినట్లు భట్టి వివరిం చారు. కాగా, హెచ్ సియుకు సంబంధించిన భూము లను స్వాధీనం చేసుకుని చదును చేసుకుందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టులో విచారణ జరిగి ంది. ఆ భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారి చేస్తూ.. సిఎస్ ను ప్రతివాదిగా చేర్చింది. తమ ప్రశ్నలకు

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



/న్యూఢిల్లీ,ఏప్రిల్ 03: సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొం దిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై

వివరాలు 2లో

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,ఏప్రిల్3: కంచ గచ్చిబౌలి భూము ల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరిం చిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల



వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరి యస్ అంశంగా పరిగణించింది.

వివరాలు 2లో



## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

/హైదరాబాద్,ఏప్రిల్3: కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



/హైదరాబాద్,ఏప్రిల్3: తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూ ములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగిం చుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం లో జరిగిన భూ అక్రమాలపై

వివరాలు 2లో



### సుప్రీం తీర్పు ప్రభుత్వానికి

## చెంపపెట్టు

### - విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్3: హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు.

వివరాలు 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- ముగిసిన ఇరుపక్షాల వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం




న్యూఢిల్లీ,ఏప్రిల్3: తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అం శంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగి ంది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియ ర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిం చారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సిం ఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమై నదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

వివరాలు 2లో

## రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



/హైదరాబాద్,ఏప్రిల్3: రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట

వివరాలు 2లో

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన



/హైదరాబాద్,ఏప్రిల్3:హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంత మంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంత మంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్

వివరాలు 2లో

## కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

### ● రైల్‌రోకో కేసు కొట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్3:** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడా లని హైడ్రా కమిషనర్‌రంగనాథ్‌అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే

### - సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి: మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్3:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసింద న్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని



కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ-(జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించిన ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానిం చారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమ ంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు.మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

### ● హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్



**హైదరాబాద్,ఏప్రిల్3:** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపిం చగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలం గాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడు తున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభు త్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ

# కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతినే టి బి జి కె యస్ అంతిమ ధ్యేయం

**గోదావరి ఖని కేంద్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్. నాగెళ్ళి**



**నమస్తే భారత్: మణుగూరు** :సింగరేణి బొగ్గు గనులను బడా బాబుల చేతుల్లోకి వెళ్లకుండా సింగరేణి సంస్థను కాపాడు కోవటానికి టి బి జి కె యస్ కేంద్ర కార్యవర్గ నాయకత్వం ఎలాంటి పోరాటానికి పిలుపు నిచ్చిన విజయవంతం చేయడానికి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ నాయకత్వం ముందు వరుసలో ఉంటుందని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు.. టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన గోదావరి ఖని నందు సిరి ఫంక్షన్ హాల్ నందు గురువారం నాడు జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు... బొగ్గు గనుల వేలంలో ఏ ఐ టీ యూ సి, ఐ ఎన్ టి యూ సి అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను కార్మిక క్షేత్రంలో ఎండకట్టి కార్మిక వర్గాన్ని చైతన్యవంతులను చేయాలని బొగ్గు గనులను నామినేషన్ పద్ధతిలోనే సింగరేణి సంస్థకు గనులు దక్కే విదంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విదంగా కేంద్ర కార్యవర్గం కార్యాచరణ రూపొందించాలని కోరారు...సింగరేణి ప్రగతి కోసం కష్టించి పని చేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుక వెళ్తూ వారి సమస్యల పరిష్కారం కోసం యూనియన్ కమిటి సభ్యులు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా నిస్వార్ధంగా సేవలు అందిస్తూ సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు..ఏరియా నందు ఇప్పటికే సభ్యత్వాల నమోదు కార్యక్రమంకు శ్రీకారం చుట్టడం జరిగిందని కార్మిక వర్గం నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ఏరియా నందు బలమైన శక్తిగా యూనియన్ ను ఎదుగుతుందని తెలిపారు. కార్మిక, వారి కుటుంబ సభ్యుల అరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని టి బి జి కె యస్ సాధించిన కార్పొరేటర్ సూపర్ స్పెషాలిటీ సంక్షేమ వైద్య పథకం అమలులో పలు రకాల సమస్యలు తలెత్తుతూ కార్మిక కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పై స్థాయి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కేంద్ర నాయకత్వం కృషి చేయాలని కోరారు.. రీఫరల్ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ కు వైద్య సేవల కోసం పంపించే సమయంలో రోగి తో పాటు తోడుగా వెళ్ళే వ్యక్తికి కార్పొరేట్ హాస్పిటల్ వారు ఎలాంటి షెల్టర్ ఇవ్వకపోవడం వల్ల రోగితే వెళ్ళే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సమస్య పరిష్కారం కోసం కేంద్ర నాయకత్వం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రాజ్ కుమార్, ముకేశ్ కుమార్, మురళీ కృష్ణ,నాగేశ్వర రావు మరియు అన్ని ఏరియాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**నమస్తే భారత్ 3/4/2025/నారాయణ పేట జిల్లా** :మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం చేగుంట గ్రామంలో విజయ గౌడ పాటిల్ గారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యులు గౌ.శ్రీ.చిట్టెం రాంమోహన్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## గుండెపూడి లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతిపత్రం**

**సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లొని గుండెపుడి గ్రామంలో స్థానిక మండపం సెంటర్ లో గ్రామ సమస్యల మీద స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది తదన అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొని మధు సమస్యలు ఒక్కొక్కటిగా వివరించారు గ్రామంలో మంచినీటి ఎద్దటి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం మినరల్ వాటర్ ప్లాంట్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,,3,4 వా వార్డులలో వాటర్ సమస్య తీవ్రంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు,అదేవిధంగా పశువైద్య షాలను నిర్మించాలని డిమాండ్ చేశారు,మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నిధుల కింద వచ్చినటువంటి గుండెపుడి నుండి సుబ్లేడ్ వెళ్లే రోడ్డును పూర్తి చేయాలని తెలియజేశారు, మిషన్ భగీరథ పైప్ లైన్ ను సపరేట్ వేయాలని, పైపు లైనులు సపరేట్ లేకపోవడం వల్ల ఎస్సీ కాలనీ,ఎస్టీ కాలనీలకు తీవ్రమైన మంచినీటియోద్దడీ సమస్య ఏర్పడిందని వివరించారు, గ్రామంలో ఉపాధి పనులు పెండింగ్ బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కొత్త జాబ్స్ ఇవ్వాలని, రోజుకు 350 రూపాయలు వేతనంగా ఇవ్వాలని వివరించారు మరిపెడ నుండి బోనహన్పురం వెళ్లే మెయిన్ రోడ్డు ను, డబల్ రోడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఇట్టి సమస్యలు పరిష్కరించలేని ఎడల దశల వారీగా ఉద్యమం చేస్తారని వారు వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామ్రేడ్ అల్లు శ్రీనివాస్ రెడ్డి, బయ్య సురేష్ ఇమాంసబ్, వడ్లకొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## పత్తికుంట తండాలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి పత్తికుంట తండాలో ఇంటింటి సర్వేలో

**సిపిఐ(ఎం)గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంట తండాలో గత మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటంలేదని , అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదనివెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు. సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై శనివారం పత్తికుంట తండాలో బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది మా తండా పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని బృందానికి గిరిజన మహిళలు ఆవేదన వెళ్ళబుచ్చారు. సైడ్ కాలువలు లేవని వెంటనే సైడ్ ను ఉపాధి హామీ పనులలో భాగంగా నిర్మించాలని, కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నందిపాటి వెంకన్న ,జిన్న లచ్చయ్య ,సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న ,తండావాసులు జాటోత్ బుజ్జి, జాటోత్ కవిత ,జాటోత్ కాంతి, బుజ్జి కౌసల్య ,నీల, సమత, ఉమా ,తదితరులుపాల్గొన్నారు

## సోనియాగాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**నమస్తే భారత్ :-వరంగల్** :సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీ ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీ నిన ఎంపీ డా. కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రగతి పై చర్చించారు.

## ప్రతి ఇంటికి తాగు అందే విధంగా అధికారులు చూడాలి

**– పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**




**నమస్తే భారత్: పినపాక** :పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని , మంచినీరు ఎద్దడి లేకుండా చూడాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. గురువారం తినపాక మండల పరిషత్ కార్యాలయంలో వేసవి మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు లో భాగంగా ముందస్తుగా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ఒక వరం

**ఐటీడీఏ పీవో బి రాహుల్**



**నమస్తే భారత్: భద్రాచలం** :తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొం దించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత మరియు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు %https://tgobmm-snew.cgg.gov.in% ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసి, ఆన్లైన్ ఫారం తో పాటు సంబంధిత పత్రములు జత చేసి ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 14వ తేదీ లోపు సమర్పించాలని ఆయన అన్నారు. లేదా రాజీవ్ యువ వికాసం పథకం యొక్క దరఖాస్తు ఫారం ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నవని, అట్టి దరఖాస్తు ఫారం ను నింపి సంబంధిత పత్రములను జతచేసి ఏప్రిల్ 14వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మరిన్ని వివ రాల కొరకు మీ పరిధిలోని ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలలో సంప్రదించగలరని కోరు తూ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు/మున్సిపల్ అధికారులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులలకు తెలిసేలా మీ మం డల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి



**నమస్తే భరత్ 3/4/2025/ నారాయణపేట జిల్లా** : ఉట్కూరు మండల లోని కొల్లూరు గ్రామంలో తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమంలో పాల్గొన్న ఊట్కూరు మండల ఎం ఆర్ ఐ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీ నారాయణ రెడ్డి,గ్రామ టౌన్ అధ్యక్షులు ఆనంద్ రాజు, మాజీ సర్పంచ్ సరోజ సమృద్ధి, పాల్గొనడం జరిగింది.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు





**తేదీ, ఏప్రిల్ 03, 2025-నమస్తే భరత్ నిర్మల్:** పట్టణంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక చేశాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం

**సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు**



**నమస్తే భారత్ :-తొర్రూరు** :గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మండలంలోనికస్నా తండాలో నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, ఎనగందుల శ్రీనివాస్, రమేష్, బానోత్ నరసింహ నాయక్, మురళి నాయక్, మధుసూదన్, భగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు వరాల జల్లు కురిపించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

**పేటలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి ప్లాట్లు**

**ప్రెస్ క్లబ్ కు టీవీ కుర్చీల అందజేత**

**నమస్తే భారత్ / నారాయణపేట్ జిల్లా** : నారాయణపేట నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి




ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచే స్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చదువుకు దూరమైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యానును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహనాయుడు, వై.సంతోష్, హనుమంతు, అశోక్, నందకుమార్, చామకూర నగేష్, ఐజేయు జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్..సామాజిక కార్యకర్త, తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్



**నమస్తే భారత్ / నారాయణపేట్ జిల్లా :** ధైర్యం మరియు వీరత్వానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని సామాజిక కార్యకర్త, తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి,దేశభక్తికి ధీరత్వానికి మారుపేరే ఛత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. తల్లి జిజియా బాయి ఒక ధార్మిక మహిళ అని,తండ్రి షాహాజీ బో%శీ%స్లే మరాఠా జనరల్ అని తెలిపారు. శివాజీ మహారాజ్ పోరాటం త్యాగం మరువలేనిదని తన ధీరత్వంతో నియంతృత్వాన్ని ఎదిరించి సామాజిక రాజ్య స్థాపనతో. రైతుల కోసం అనేక సంస్కరణలు చేసినాడని,మహిళలకు సమాన హక్కులు కల్పించిన మహా పురుషుడు,యోధుడు రైతు రారాజు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరినాథ్ గౌడ్,శివప్రసాద్, అరుణ్, రక్షిత,శశికాంత్ గౌడ్,భానుప్రసాద్,ధనుష్, శ్రీకాంత్,ఆదిత్య,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నమస్తే భారత్ / నారాయణపేట్ జిల్లా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రేషన్ కార్డు లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లాలోని నర్వ మండల కేంద్రం లోని 4 చౌకధర దుకాణంలో కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పార్వతమ్మ అనే రేషన్ కార్డుదారురాలికి 18 కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట లో మొదటగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని ఆమె తెలిపారు. అందరి ఆరోగ్యం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. జిల్లాలోని నారాయణ పేట, మక్తల్, కొడంగల్ నియోజక వర్గాలలో ఈ నెల 2న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని చెప్పారు. ఇప్పుడు నర్వ మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో డైనమిక్ రిజిస్టర్ ఆధారంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. నర్వ మండలంలో మొత్తం 18 రేషన్ దుకాణాలకు గాను 101 క్వింటాళ్ల 40 కిలోల బియ్యం కోటా ప్రతినెల ఉంటుందని, ఇప్పటికీ 12 రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరిగిందని, మిగతా 6 దుకాణాలకు శుక్రవారం వరకు బియ్యం సరఫరా చేస్తామని తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ ఐ కుర్మయ్య, ఎంపిఓ, రేషన్ దుకాణం డీలర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత మరికల్ ఎస్సై రాము



**నమస్తే భారత్ / నారాయణపేట్ జిల్లా :** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎలిగండ్ల గ్రామ శివారులో మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా. 1) 4797 డ్రైవర్ బార్ల రాములు గౌడ్ కిష్టన్న గౌడ్, ఎలిగండ్ల గ్రామం. 2) 8362 ట్రాక్టర్ డ్రైవర్. వడ్డే గురు వడ్డే నారాయణ, ఎలిగండ్ల గ్రామం. చెందిన వీరు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున చట్ట ప్రకారం రాములు గౌడ్, గురు లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారికి హెచ్చరించారు.

# పార్లమెంట్ లో లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు లోక్ సభలో 288 పార్లమెంట్ సభ్యులతో ఆమోదం పొందడం శుభసూచకం

**ఆనందం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ బిజెపి నాయకుడు బక్కి కుమార్**



**నమస్తే భారత్. తలకొండ పల్లి :** పార్లమెంటు లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు లోక్ సభలా కేంద్రంలో ఉన్నటువంటి ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం 288 సభ్యుల ఆమోదం పొందడం శుభసూచకం అని మాజీ సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు పార్లమెంట్ లో అమోదం పొందడం ద్వారా నిరుపేద ముస్లిం సోదరులకు మేలు జరుగు తుంది వారి అభివృద్ధికి బాటలు వేస్తుంది అని అదే విధంగా గత వక్ఫ్ బోర్డు వున్నపుడు బలహీన వర్గాలకు ఎలాంటి మేలు జరగ లేదు ధనికులకు సంఘంలో పలుకుబడి వర్గాలకు మేలు జరిగిందని అన్నారు ఈ బిల్లు వల్ల బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం ఈ భూములను ఉపయోగిస్తారని స్కూలు కాలేజీలు అభివృద్ధి సంబంధించిన అన్ని పనులకు ఉపయోగంగా ముస్లిం యువతకు కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ వక్స్ సవరణ బిల్లు ఆమోదం పొందడం ముస్లిం సమాజంలో ముఖ్యంగా మహిళలు బలహీన వర్గాల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి వారంతా కూడా మద్దతుగా వీధుల్లోకి వచ్చే స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు

# గుర్తుకొస్తున్నాయ్ ఆకట్టుకుంటోన్న అడవి బిడ్డల ఆచారాలు

- అపురూపం జీవన విధానం
- సజీవ సంస్కృతి ఏ ట్రైబల్ మ్యూజియం
- భావితరాలకు విలువైన సమాచార వేదిక
- ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి
- అన్నీ హంగులతో ట్రైబల్ మ్యూజియం
- త్వరలో ప్రారంభానికి సిద్ధం



**నమస్తే భారత్: భద్రాచలం :** భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం: భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్లు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి. ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనలో కొత్తగూడెం ఏరియా టాప్

**ఏరియా సింగరేణి జిఎం ఎం.షాలేం రాజు**

**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం ఏరియా గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143.50 లక్షల టన్నులు వీకేఓసికు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసిగాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5 శాతంతో సాధించడం జరిగిందని జిఎం ఎం. షాలేం రాజు తెలిపారు గురువారం ఏరియా జిఎం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.58 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించి సింగరేణి సంస్థకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కొత్తగూడెం ఏరియా నుండి ఉత్పత్తి అయిన బొగ్గును రోడ్డు ద్వారా 17.23 లక్షల టన్నులు రైల్ ద్వారా 145.16 లక్షల టన్నులు మొత్తంగా 162.39 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగిందన్నారు. అదే విధముగా రానున్న ఆర్థిక సంవత్సరమునకు (2025-26) గాను పద్మావతి ఖని మైన్ కు 2.5 లక్షల టన్నులు, జే.వి.ఆర్. ఓసి-2 ప్రాజెక్ట్ కు 116.00 లక్షల టన్నులు, కిష్టారం ఓసిమ ప్రాజెక్ట్ కు 28.00 లక్షల టన్నులు అలాగే నూతనంగా అనుమతులు పొందిన వి.కే.ఓసిపకి 10.00 లక్షల టన్నులు గా నిర్ణయించి మొత్తంగా కొత్తగూడెం ఏరియాకు 156.50 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. నూతనంగా అనుమతులు పొందిన వి.కే.ఓసిఉ ప్రాజెక్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి రానున్న మూడు నెలలలో ప్రారంభించేలా సంబంధిత అదికారులతో ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

గత ఆర్థిక సంవత్సరం(2024-25)నకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో భాగస్వాములైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేసిన జెవిఆర్ సి.హెచ్.పి, ఆర్.సి.హెచ్.పి వారికి సహకరించిన యూనియన్ ప్రతినిధులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలందరికీ చేరవేస్తు పరోక్షంగా సహకరిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా యందు గత ఆర్థిక సంవత్సరం(2023-24)తో పోల్చిచూసినట్లైతే గత ఆర్థిక సంవత్సరంలో 138.00 లక్షల టన్నులను సాదిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో 144.38 లక్షల టన్నులను అనగా 6.18 లక్షల టన్నులు అదికంగా (4.5 శాతం వృద్ధిరేటు)తో ఉత్పత్తి సాదించమన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 152.85 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 162.39 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి అనగా 9.54 లక్షల టన్నులు అదికంగా (6.2 శాతం వృద్ధిరేటు)తో బొగ్గు రవాణా సాదించమన్నారు. ఈ బొగ్గు రవాణాలో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 123.87 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 145.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి అనగా 21.29 లక్షల టన్నులు అదికంగా 6.2 శాతం వృద్ధిరేటుతో బొగ్గు రవాణా సాదించమన్నారు. బొగ్గు రవాణాలో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో జెవిఆర్ సిహెచ్పి నుండి 2546 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2674 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 128 రేకులు అదికంగా బొగ్గు రవాణా చేసి 5.0 శాతం వృద్ధిరేటుతో బొగ్గు రవాణా సాదించమన్నారు. బొగ్గు రవాణాలో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో ఆర్.సి.హెచ్.పి నుండి 570 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 947 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 377 రేకులు అదికంగా సాధించి 66 శాతం వృద్ధిరేటుతో బొగ్గు రవాణా సాదించమన్నారు. మొత్తంగా గత ఆర్థిక సంవత్సరంలో 3116 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3621 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 505 రేకులు అదికంగా సాధించి 16.2శాతం వృద్ధిరేటుతో అత్యధికంగా బొగ్గు రవాణా సాదించమన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రొడక్షన్ డే సందర్భంగా 30.03.2024న 15 రేకుల చేసి 69,719 టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రొడక్షన్ డే సందర్భంగా




28.03.2025న 17 రేకులు చేసి 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే కొత్తగూడెం ఏరియా అత్యధిక రేకుల బొగ్గు రవాణా చేశామన్నారు.

అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో నెలకొల్పిన సరికొత్త రికార్డులను ఏరియా జిఎం ప్రస్తావించారు.

కొత్తగూడెం ఏరియా నందు బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 114.18 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసిందన్నారు. జే వి ఆ ర్ ఓసీ-2 ఈ ఆర్థిక సంవత్సరంలో 114.58లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి కిష్టారం ఓసీ ఈ ఆర్థిక సంవత్సరంలో 28.00లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసిందన్నారు. కొత్తగూడెం ఏరియా నందు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 162.39 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింద న్నారు. రైలు మార్గం ద్వారా కొత్తగూడెం ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలోనే 145.16 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 80,931 టన్నులు బొగ్గు రవాణా ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 17 రేకుల బొగ్గు రవాణా జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే మార్చి నెల గాను అత్యధికంగా 249 జే వి ఆర్ సి హెచ్ పి నుండి రేకులు బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రైలు మార్గం ద్వారా అత్యధిక రేకులు 3621 జేవిఆర్ సిహెచ్ పి నుండి 2674 ఆర్.సి.హెచ్.పి నుండి 947 రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే ఇప్పటి వరకు 638 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందన్నారు. 67 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని కొత్తగూడెం ఏరియా 347 దరఖాస్తులకు గాను 299 మంది 2024-25 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని ఇంకా 16 మందికి సరైన పత్రాలు సమర్పించినచో చెల్లింపు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని పదవి విరమణ బోర్డు మెడికల్ మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ 136 మందికి చెల్లించడం జరిగింది మిగిలిన 111 ఉద్యోగులకు వారి వారసులకు డెపెండెంట్ ఎంప్లాయ్మెంట్ ప్రాసెస్ లో ఉన్నందువలన లేదా క్వార్టర్ కాళీ చేయకపోవడం వలన గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని క్వార్టర్ కాళీ చేసిన వెంటనే గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ 265 చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలేం రాజుతో పాటు ఇంఛార్జి ఎస్ఓటు ఎం.రమేష్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజిఅఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం(ఫైనాన్స్) కే.సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవ రావు, డిజిఎం(ఐఈ) ఎన్. యోహన్, ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం)టి.శ్రీకాంత్, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఎస్.ఈ (ఐఈ) కే.రాధా నాగభూషణం, మేనేజ్మెంట్ ట్రైనీ(ఐఈ) వి.మణి, సింగరేణి సేవ సమితి కొ-ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ ఇబ్బంది పాల్గొన్నారు.

# లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి ఏర్పాటు చేసినబి ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సందర్శించిన

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**నమస్తే భారత్. కల్వకుర్తి :** తలకొండ పల్లి మండలం,దేవుని పడకల్ గ్రామంలో,శంకర నేత్రాలయ చెన్నై వారిచే లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి వారి నాన్న కీ.శే.లట్టుపల్లి జైపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పొర చికిత్స శిభిరం సేవలుఈరోజు నుండి ఈ నెల 10వ తారీఖు బుధవారం వరకు కొనసాగనున్నాయని, లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి వారి స్వగ్రామం పై ప్రేమతో గ్రామస్తుల సౌకర్యార్థం ఈ శిభిరం చేయడం జరిగిందని,దేవుని పడకల్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, పేదప్రజల కోసం ఇంతగొప్ప కార్యక్రమాన్ని చేస్తున్న లట్టుపల్లి కుటుంబ సభ్యులకు ప్రజలందరి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో...లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి తల్లి సుదామణి దేవి. వారి కుటుంబసభ్యులు లోక్ నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, .రాజ్ రెడ్డి,నందినిరెడ్డి,అనురాధ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి పాటు శంకర నేత్రాలయ స్టాఫ్ రాజు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తిరుపతి గౌడ్, రచ్చ శ్రీరాములు, రఘు,శేఖ ర్,శ్రీపతి,( శీను,క ళ్యాణ్,భాస్కర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనర్ మేడం గారిని మర్యాదపూర్వకంగా కలసిన నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ యస్. ఆత్మరాములు




**తేదీ: 03-ఏప్రిల్-2025 సిద్దిపేట** :సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు మరియు స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన యస్. ఆత్మ రాములు, గారు ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మేడమ్ గారిని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు అభినందించి. ఫోక్సో మరియు మహిళలకు సంబంధించిన కేసులలో హత్య కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, మరియు కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

## శ్రీరామనవమి పర్వదిన పండుగ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ఆధ్వర్యంలో సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది



**తేదీ: 03-ఏప్రిల్-2025 సిద్దిపేట** :ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారు వారిపై ఒక నిఘా పెట్టాలని సూచించారు, శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.యువత మంచి మంచి ఆలోచనలు సూచించారు. ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశంలో రాజారాం, రియాజుద్దీన్, మురళి, మతాలకు చెందిన కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**తేదీ, ఏప్రిల్ 03, 2025 నమస్తే భరత్ నిర్మల్:-** పట్టణంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల వైద్య పరీక్షలు, గుర్తించిన అనారోగ్య సమస్యలు, అందిస్తున్న ప్రత్యేక పోషక ఆహార వివరాలను కలెక్టర్ అభిలాష్ అభినవ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులను రూపొందించి, ఎప్పటికప్పుడు వాటిలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియ జేయాలని సూచించారు. వేసవి సెలవుల్లో పోషకాహారం లోపం ఉన్న విద్యార్థులకు పౌష్టికా హారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత పై విద్యా ర్థులందరికీ అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో విద్యార్థులను అవగాహనా కల్పించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలకు విహారయాత్రలకు తీసుకువెళ్లాలని, ప్రతి పాఠశాలలో సూచనలు, ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఎల్. డి. ఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిలు మేఘున వర్షిని ఆశీర్వదించిన చిలువేరు సమ్మి గౌడ్



**నమస్తే భారత్ :-కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన గాదగోని వాణి-రమేష్, గాదగోని రవళి-నరేష్ దంపతుల కుమార్తెలు మేఘున,వర్షిని ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సమ్మిగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్ళు ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,సురేష్ గౌడ్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు..

# ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది

**మండల కార్యాలయాల్లో రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి**

**సంపదను పెంచే పరిశ్రమలను స్థాపించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు జల్ సంచెయ్ జెన్ భాగీదారి నర్సరీలలో మొక్కల పెంపకం త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ యువ వికాసం అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల యొక్క ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు ప్రథమ చికిత్స కిట్లు టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచెయ్ జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలు ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారంలోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. జిల్లాలో త్రవ్విన ఇంకుడు గుంతల చుట్టూ గోరింటాకు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు ఫామ్ పౌండ్ వివరాలను గ్రామ మండల జిల్లా స్థాయిలో నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణం చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అవార్డు రావాలని అందులో మన జిల్లా అగ్రస్థానంలో నిలవడమే ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. మే 31వ తేదీ నాటికి అన్ని వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన తెలిపారు.స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవా రం లోగా అందించాలన్నారు. ఏప్రిల్ నెల ఆఖరిలోపు అన్ని పనులను పూర్తి చేయాలని మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉపయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు ఫ్యాన్లు ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. చేపట్టిన పనుల వివరాలను ఫోటోలు నివేదికలు సమర్పించాలని రెండు వారాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్యకు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మిషన్ భగీరథ ఈఈలు నలిని, తిరుమలేష్, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**



**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు గురువారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి కొత్తగూడెం పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

# మద్దూరులో భారీ వర్షం




**నమస్తే భారత్ / మద్దూరు, (ఏప్రిల్ 3) :** గురువారం సాయంత్రం మద్దూరు మండలంతో పాటు కొడంగల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.గత కొన్ని రోజులుగా వేసవి ఎండల వేడితో సతమతమవుతున్న సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం కలిగింది. కాగా15 నుంచి 20 రోజుల్లో వరి పంట చేతికి వచ్చే సమయంలో ఈ వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అలాగే మామిడి రైతులకు వడగండ్లు, ఈదురు గాలుల భయం పట్టుకుంది. ఏడాదికి ఒక్కసారే వచ్చే మామిడి కాయలు ఈదురు గాలులతో నేలరాలుతాయనే భయంతో ఉన్నారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలను అకాల వర్షాలు వణికిస్తున్నాయి.

# బీటి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**నమస్తే భారత్ / మద్దూరు, (ఏప్రిల్ 3) :** మద్దూరు మండలం దమగాన్ పూర్ గ్రామం నుంచి దామరగిద్ద మండలం లక్ష్మీపూర్, శుద్ధ బండ తండా మీదుగా ఆసన్ పల్లి గ్రామం వరకు నిర్మించనున్న బీటిరోడ్డు పనులకు గురువారం మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ళ నరసింహ, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు కలిసి భూమి పూజ చేసి బీటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి కృషితో నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు రోడ్లు వేసుకుంటున్నామరు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల సంక్షే మం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మా జీ కో ఆప్షన్ మెంబర్ ఇబ్రహీం, కోస్గి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలీస్ రవీందర్ రెడ్డి, దమ గా న్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశప్ప గౌడ్, రుక్మారెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు





**తేదీ, ఏప్రిల్ 03, 2025,నమస్తే భరత్ నిర్మల్:-** పట్టణంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మరక్షిత కార్యక్రమం అమలు తీరుపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటివరకు నమోదు చేసుకున్న గర్భిణులకు సంబధించిన వివరాలు, వారిలోని ప్రమాదకర ఆరోగ్య స్థితి వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహి ళల మరణాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా అమ్మరక్షిత కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణులకు తగిన మందులను ఇవ్వాలన్నారు. అంగన్వాడిల ద్వారా గర్భిణులకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. ఎఎన్ఎం, ఆశాలు ఎప్పటికప్పుడు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వైద్యులు ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జిల్లాలో గర్భిణుల, నవజాత శిశువుల మరణాలు లేకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, సురేష్, సౌమ్య, రవీందర్ లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి ఫర్ డిమాండ్లతో వినతి పత్రం ఇచ్చిన రామలింగం**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్: ఏప్రిల్ 04** :తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలని, నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలు కల్పించాలని, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ..ఇటీవల సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అసెంబ్లీలో నిరుద్యోగ కళాకారుల పక్షాన తమ గళ న్ని వినిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, కళాకారులు లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేమని, సి ఏం రేవంత్ రెడ్డి కి నిన్న డిల్లీలో రామలింగం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైన సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల అధ్యక్షురాలు సంధ్య, డోంగ్రి సంతోష్, మేడి కార్తీక్, సమ్మక్క, రణధీర్ ఆర్యన్ రాథోడ్ ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ పదవి మాదిగ సామజిక వర్గానికి కేటాఇంచాలి

**తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్**



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 03** : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి, మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు. నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ఉపఅధ్యక్షులు అంజయ్య, ఎర్రోళ్ల. మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు,ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్, ఘనపూర్ మేత్రి. సాయిలు,ఎర్రోళ్ల.రాజశేఖర్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్,చాప్ట కే, రాజారామ్ తాండ లో సన్న బియ్యం పంపిణి

**ఆర్ఐ మల్లేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై మల్లారెడ్డి**



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 03** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,చాప్ట కే, రాజారామ్ తాండ లో గురువారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యన్ని లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున అందజే స్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం,మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యంని నూతన సంవత్సరం ఉగాది కానుకగా ఇవ్వడం సంతోషం అని నెటీ నుంచి ప్రతి ఒక్కరికి పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం అన్నాన్ని భూజించాలనే ఉద్దేశంతో ఈ బియ్యన్ని పంపిణి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళ మణులకు బస్ ఫ్రి, రెండు లక్షల రూపాయల రుణమాఫీ,అలాగే రైతు భరోసాను, కొనసాగిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో రాగానే, ఉద్యోగలు భర్తీ,ఎస్సి రిజర్వేషన్ కు మద్దత్తు గా అసెంబ్లీలో బిల్లు పాస్ చేసుకోవడం, బీసీల రిజర్వేషన్ పెంపుకు మద్దత్తు తెలపడం జరిగింది.అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సావిత్రి మనోహర్, జాదవ్ రవీందర్,తాజా మాజీ సర్పంచ్లు పల్లవి పర్సురామ్,గడ్డపు మనోహర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కోటగిరి మనోహర్,తోమ్రే బాలప్ప,తట్టి వీరేశం, ఆకుల రాములు,ఖిరు నాయక్, ఉప సర్పంచ్ ముంగీలాల్,లక్ష్మన్, మణిరం, బాబు షింగ్, ధుమ, జాదవ్ బాబు షింగ్,మతురా కిషన్,అశోక్, రాజు రామ్ కిషన్, జాదవ్ గోపాల్, నాందేవ్, రామ్ కిషన్,అశోక్,శివాజీ రావు,మాణిక్,మల్ శెట్టి,నగౌండ, రాజుపాటిల్,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం



**నమస్తే భారత్ / మద్దూరు, కొడంగల్ (ఏప్రిల్ 3) :** కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గురువారం నియో జకవర్గ ంలోని వివిధ మండలాల్లో జరిగిన పలు వివా హాలు, గృహప్రవేశంతో పాటు వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన గృహప్రవేశానికి, రుద్రారం గ్రామంలోని శుభకార్యానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు రెండవ 15000 బహుమతి అందజేసిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు ఏప్రిల్ 3** గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ రెండవ బహుమతి 15000 రూపాయలు గుర్రంపోడు క్రీడాకారులకు బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు బి ఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కోనూరు సైదిరెడ్డి, బి ఆర్ఎస్ గుర్రంపోడు మండల యువజన ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య,గుర్రంపోడు టీం క్రీడాకారులు యువత క్రికెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా తల్లిదండ్రులు పడిన కష్టం మేము వృధాకానివ్వలేదు

**అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దుబ్బ తండ సోదరీ సోదరుల విజయ గాథ**



**మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 03,** :నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పర్రునాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల దుబ్బతండాకి చెందిన అన్నతమ్ముళ్ళతో పాటుగా వారి సోదరి యేక్క విజయ గాథను తండావాసుల్లో పండగ వాతావరణం నెలకొన్నదని చెప్పవచ్చు.వారి విజయ గాథ ఈ విధంగా ఉన్నది ఒకరు రైల్వే స్టేషన్ మాస్టారు కాగా ఇంకొకరు జూనియర్ లెక్చరర్ గా లాస్ట్ బట్ నాట్ లీస్ట్ అన్నట్లు ఇంకొకరు తాజాగా విడుదలైన గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించారు.ఇక వివరాలలోనికి వెళ్తే తేజవత్ మల్య నాయక్ కి ముగ్గురు కొడుకులలో పెద్ద కుమారుడు టి.చినసకృ ఆ తర్వాత కవల పిల్లలైన రాము,లక్ష్మణ్వారి కుటుంబంలో మొదటగా రాము పెద్ద కుమారుడైన తేజవాత్ నేతాజీ రైల్వే స్టేషన్ మాస్టారుగా 2022 లో ఉద్యోగం సాధించగా( రాము హైదరాబాద్ లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఇద్దరు కుమారులను ఉన్నత విద్యను అందించటానికి తీవ్రంగా కష్టపడడం జరిగింది ) ఆ తరువాత చినసక్రు యొక్క చిన్న కూతురైన రమాబాయి ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్ గా 2024వ,సంవత్సరంలో ఉద్యోగం సాధించింది (చినసక్రు గ్రామంలో చిన్న కిరాణా దుకాణం నడుపుతూ అపుడప్పుడు చేపల వేటకు వెళ్ళి కుటుంబ ఆర్థిక పరిస్థితులను నెట్టకు వస్తూ పిల్లల చదువుల పట్ల ఎప్పుడు నిర్లక్ష్యం వహించలేదు)ఇక లక్ష్మణ్ పెద్ద కుమారుడైన తేజావత్ అశోక్ నాయక్ పరీక్ష ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ గా 2025 వ,సంవత్సరంలో బాధ్యతలు నిర్వహిస్తారని సంతోషం వ్యక్తం చేస్తూ తను వ్యవసాయం చేసుకుంటూ ప్రతిరోజు మిర్యాలగూడ పట్టణంలోని అడ్డా మీద కూలి పనికి పోయి తన ఇద్దరు కుమారులని ప్రభుత్వ ఉద్యోగాల కోసం హైదరాబాదు నగరంలో ఉన్నత చదువులు చదివించాలని నేను పడ్డ కష్టానికి ఫలితం ఇప్పుడు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

# రేషన్ షాపు ముందు నరేంద్రమోడీ ఫోటో పెట్టాలి బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్



**కల్వకుర్తి ఏప్రిల్ 3,** కల్వకుర్తి మున్సిపాలిటీలో ఉన్న సిల్లారుపల్లి లోని,9వ రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ పథకం బిజెపి నాయకులు ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉగాదికి ప్రారంభించిన 6కేజీల సన్నబియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కేజీలు ఉన్నందున,తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని, అందుకు అనుగుణంగా కలెక్టర్లు,ఆర్డీవోలు,ఎమ్మార్వోలు ,రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలని లేని యెడల బిజెపి నాయకులు ఊరు వాడ తిరిగి ప్రజల ముందుకు మీ కుట్రలను బయట పెడతామని, కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, మాజీ అధ్యక్షులు బోడ నరసింహ, గుండోజు గంగాధర చారి,బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ధన్నోజు నరేష్ చారి, నాయకులు మిరియానం శ్రీకాంత్, పెద్దారి పర్వతాలు, నాప శివ, తోడేటి అరవింద్ రెడ్డి,దేవర్ల కుమార్, రేషన్ డీలర్ మహమ్మద్ సిరాజుద్దీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం**

**రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్నబియ్యం పథకం**



**కౌటాల: ఏప్రిల్ 3,** :మండలంలోని గుడ్లబోరి గ్రామపంచాయతీలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కౌటాల మండలం గిర్ధవార్ చంద్రే, దిలీప్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఈ సన్న బియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారులు వినియోగించి తినాలని దళారులకు అమ్మవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల బోరి కార్యదర్శి భాస్కర్, రేషన్ డీలర్ నిర్మల,ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మూలనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో మడికొండ సీఐ కి వినతి పత్రం




**కాజీపేట: ఏప్రిల్ 03,** కాజీపేట మండలంలోని మడికొండ డంపింగ్ యార్డ్ నిర్మూలనకై అఖిలపక్షం ఆధ్వ ర్యంలో సోమవారం రోజున 66 డివిజన్ ల నుం చి మడికొండ డంపింగ్ యార్డ్ కు వచ్చే చెత్త వాహనాలను మడికొండలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి పర్మిషన్ కొరకు మడికొండ సిఐ పుల్యాల కిషన్ కు, 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధి కార ప్రతినిధి గడ్డం మహేందర్, జాంబవ సంఘం మాజీ అధ్యక్షులు రాస మల్ల వెంకటస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు ఆరూరి తిరుపతి, పరవస్తు రఘు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బంజర రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ



**గార్ల: ఏప్రిల్ 3,** :పేదవాడి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్నబియ్యం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బానోత్ మోతిలాల్ గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యం పంపిణీలో భాగంగా చిన్న బంజారా గ్రామంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు మోతిలాల్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబంలోనే
ప్రతి ఒక్కరు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలు, తేజావత్ మాన్సింగ్, తేజావత్ తరుణ్, మాలోత్ భాను, హీరలాల్, సురేష్, చాంద్మల్, బిచ్చ, ప్రశాంత్, లాల్ సింగ్, డీలర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు మొదటి బహుమతి 25000 అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగాపురి కరుణాకర్ రావు




**గుర్రంపోడు: ఏప్రిల్ 3 :** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామం గెలుపొందడం జరిగింది. వెలగపూరి కర్ణాకర్ రావు 25000, మొదటి బహుమతి నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ సభ్యులు కెప్టెన్ మండల్ లింగయ్య,వైస్ కెప్టెన్ నీలాం అంజి, వేణు,భీమనపల్లి అంజి, కర్నాటి వినోద్ కుమార్, వీవనపల్లి వెంకటేష్, సిల్వేరి వెంకటేష్,పగిళ్ల శివ, సిల్వర్ కిరణ్, భీమనపల్లి పెద్ద అంజి, సిద్ధు,ప్రసాదు, ఆకాష్,అంబేద్కర్, పోలేని లింగస్వామి, కొప్పుల్ శివ,కాటం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన, ఉప్పల



**కల్వకుర్తి :ఏప్రిల్ 3,** :తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు- ఉప్పల వెంకటేష్.కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపాలిటి, హనుమాన్ నగర్ చెందిన ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్యులకు, ఇచ్చిన మాట మేరకు వేముల ప్రభావతి -శివ,వసంత- స్వామిలకు,ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇద్దరికీ ఇండ్లు కట్టిస్తానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చి స్వయంగా వారి ఇంటి స్థలంలో కొబ్బరికాయను కొట్టి ఇంటి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లో గుడిసెలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు డారమోని గణేష్, ఆర్యవైశ్య సంఘం పూరీ రమేష్, బాలకృష్ణ, రవి, శేఖర్ ,రాఘవేందర్, మనోహర్,శ్రీధర్,శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య, భగత్ సింగ్, ఖాజా, హనుమంతు, భీమయ్య, రాజు నాయక్,ప్రవీణ్,నరేష్,వంశీ, మహేష్, గుడ్య , సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్ ప్రధాన రహదారిఎక్స రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు..ఎస్సై కొమరయ్య..



**పెంచికల్ పేట్ :మార్చి 03, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ రోడ్డు ప్రధాన రోడ్డు వద్ద పెంచికల్ పేట్ ఎస్సై కొమర య్య ఆధ్వర్యంలో,పోలిసులు వాహ నాలు తనిఖీలు నిర్వహి ంచారు, అనంతరం వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు లైసెన్స్, సరైన పత్రాలు కల్గివుండాలని, ఎలాంటి మత్తు పానీయసేవించి వాహనాలు నడుప రాదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## తాజా సర్వే రిపోర్టు బ్యాకప్ లో మనం తోపులం



**బ్రిటన్ :**ఆసక్తికర సర్వే రిపోర్టు ఒకటి వెల్లడైంది. మారిన సాంకేతికత కారణంగా డిజిటల్ డేటా అన్నది కీలకంగా మారింది. నిజానికి ఈ రోజున ప్రపంచం నడుస్తున్నదే డేటా చుట్టూ. ఆ మాటకు వస్తే సైబర్ నేరగాళ్లు సైతం ఈ డేటాతోనే పలువురిని దోచుకుంటున్న దుస్థితి. ఇలాంటి వేళ డేటాను సురక్షితంగా బ్యాకప్ చేసుకొని ఉండటం.. నేరగాళ్లకు అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే.. డేటా బ్యాకప్ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్న విషయం తాజా రిపోర్టులో వెల్లడైంది. డేటా బ్యాకప్ కు సంబంధించి పలు దేశాల్లో వెస్ట్రన్ డిజిటల్ సంస్థ సర్వే నిర్వహించింది.డేటా బ్యాకప్ చేస్తున్న దేశాల్లో భారత్ మిగిలిన దేశాల కంటే ముందు ఉన్నట్లుగా తేలింది. తాజా రిపోర్టు ప్రకారం అత్యధికంగా 30 శాతం మంది భారతీయులు నిత్యం తమ డేటాను బ్యాకప్ చేసుకుంటున్నారని.. తర్వాతి స్థానాల్లో అమెరికన్లు 27 శాతం.. బ్రిటన్ దేశస్తులు 23 శాతంతో ఉన్నట్లుగా గుర్తించారు. భారతీయుల్లో 77 శాతం మంది డేటా బ్యాకప్ కోసం క్లౌడ్ స్టోరేజీని వాడుతున్నట్లుగా తమకు చెప్పారని సర్వే రిపోర్టు పేర్కొంది.మొబైల్ తో సహా డివైజ్ లు పాడైన కారణంగా.. అనుకోకుండా డిలీట్ చేసిన కాణంగా.. సైబర్ దాడుల కారణంగా తమ డేటాను పోగొట్టుకున్నట్లుగా సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 71 శాతం చెప్పినట్లుగా పేర్కొన్నారు. అంతేకాదు.. డేటా బ్యాకప్ కోసం మూడు పద్ధతుల్ని ఫాలో అవుతున్నట్లుగా పేర్కొంది. డేటాకు సంబంధించి మూడు కాపీలను పెట్టుకోవాలని.. రెండింటిని వేర్వేరు డివైజ్ లతో స్టోర్ చేసుకోవటం.. ఒక సాఫ్ట్ కాపీని క్లౌడ్ వంటి స్టోరేజీలో నిల్వ ఉంచుకునే వ్యూహాన్ని ఫాలో అవుతున్నట్లుగా వెల్లడించింది.

## శాతవాహన, సిల్చార్ ఎక్స్ ప్రెస్ ప్రయాణికులకు బిగ్ అలర్ట్



**సికింద్రాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడిచే రెండు కీలక రైళ్ల రూట్స్ లో మార్పు జరిగింది. ఇప్పటివరకూ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్న ఈ రెండు రైళ్లను ఇకపై కాచిగూడ, చర్లపల్లి స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే విధంగా మార్పు చేశారు. ఈ మార్పులు ఎప్పటి నుంచో అమల్లోకి వస్తాయన్న దానిపై ఇవాళ దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పష్టమైన ప్రకటన చేశారు. కాబట్టి ఈ రైళ్లలో ప్రయాణించే వారు ఈ మార్పులు గమనించాల్సి ఉంటుంది.విజయవాడ జంక్షన్ లో ఉదయం 6.25కు బయలుదేరి మధ్యాహ్నం 12.55కు సికింద్రాబాద్ స్టేషన్ కు చేరాల్సిన శాతవాహన ఎక్స్ ప్రెస్ రూటులో మార్పు చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును సికింద్రాబాద్ స్టేషన్ కు కాకుండా కాచిగూడ స్టేషన్ కు మళ్లిస్తున్నారు. అలాగే అదే రోజు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరే శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును కూడా కాచిగూడ నుంచి బయలుదేరేలా మార్పు చేశారు.అలాగే సికింద్రాబాద్-సిల్చార్ మధ్య ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలును సైతం ఇకపై చర్లపల్లి స్టేషన్ కు ప్రయాణించేలా మార్పు చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి రాత్రి 7.30కి సిల్చార్ లో బయలుదేరే రైలును చర్లపల్లికి మరుసటి రోజు తెల్లవారు జా మున 4.20కి చేరుకునేలా షెడ్యూల్ చేశారు. అలాగే ఈ నెల 12వ తేదీ నుంచి చర్లపల్లిలో సాయంత్రం 4.50కి బయలుదేరే ఎక్స్ ప్రెస్ రైలును రాత్రి 11.40కి సిల్చార్ చేరుకునేలా షెడ్యూల్ చేశారు.

## ముస్లిం విద్యార్థులకు ఏపీ వక్ఫ్ బోర్డు గుడ్ న్యూస్



**విజయవాడ :**దేశవ్యాప్తంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చ జరుగుతున్న వేళ పార్లమెంట్ లో దీనికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వం ఏపీలో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వక్ఫ్ బోర్డు తరఫున ముస్లిం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. పేదరికం కారణంగా ప్రతిభ ఉండీ ఉన్నత చదువులు చదు వుకోలేక పోతున్న ముస్లిం విద్యార్థుల్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా ఇంటర్ విద్య అందించాలని ఏపీ వక్ఫ్ బోర్డు నిర్ణయించింది. అయితే దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.పదో తరగతి పాసైన ముస్లిం విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ద్వారా ప్రతిభావంతుల్ని ఎంపిక చేసి వారికి ఉచితంగా ఇంటర్ విద్యను అందించేందుకు వక్ఫ్ బోర్డు నిర్ణయించింది. విజయవాడలో తాజాగా జరిగిన వక్ఫ్ బోర్డు భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వక్ఫ్ బోర్డు పూర్తిగా సొంత నిధులతో ముస్లిం విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్యా పథకాన్ని చేపట్టబోతోంది. ఇలా ఉచితంగా అందించే విద్యలో నీట్, జేఈఈ కోచింగ్ కూడా ఉచితంగానే ఇస్తారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో ఎంపికైన విద్యార్థులకు వారు ఎంచుకున్న కార్పోరేట్ కాలేజీలతో ఇలా ఉచితంగా ఇంటర్ లో చేరే అవకాశం కల్పిస్తారు. ఆయా కాలేజీలకు అయ్యే ఖర్చును వక్ఫ్ బోర్డు స్వయంగా చెల్లించబోతోంది. ఈ మేరకు ఆయా కాలేజీలతో చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. తద్వారా విద్యార్థులపై ఎలాంటి భారం పడకుండానే ఇంటర్ తో పాటు జేఈఈ, నీట్ కోచింగ్ కూడా లభించబోతోంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలు చేయబోతున్నారు. అంటే ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసిన ముస్లిం విద్యార్థులు వక్ఫ్ బోర్డు నిర్వహించే టాలెంట్ టెస్ట్ రాసేందుకు అర్హులవుతారు.

## మేడ్చల్ కలెక్టరేట్ కు బాంబు బెదిరింపు



**మేడ్చల్, ఏప్రిల్ 3 :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కు ఇవాళ బాంబు బెదిరింపు వచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతం మెయిల్ కు ఈ మెయిల్ వచ్చినట్టు తెలిసింది. కలెక్టరేట్ ను మధ్యాహ్నం 3:30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులు పెట్టి లేపేయడంతో పాటు కలెక్టర్ ను కూడా చంపేస్తామని మెయిల్ లో మెన్షన్ చేసినట్టు సమాచారం.ఈ విషయం బయటికి పొక్కడంతో కలెక్టరేట్ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. గుంపులు గుంపులుగా చేరి చర్చించుకోవడం విశేషం. విషయం తెలుసుకున్న పోలీసులు కూడా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కలిసివెళ్లారు. దీనిపైన జిల్లా కలెక్టర్ గౌతం కలెక్టరేట్ లో ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టి చర్చించారు. కాగా, ఈ బెదిరింపు కరీంనగర్ జిల్లా నుంచి లక్ష్మణ్ రావు అనే వ్యక్తి నుంచి (70) వచ్చినట్టు అధికార వర్గాల సమాచారం. ఇతను మాజీ మావోయిస్టు అయినట్టు మెయిల్ లో వచ్చిన సమాచారం బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా, మెయిల్ చివరన ముస్లిం నినాదం కూడా పెట్టినట్టు అధికార వర్గాల నుంచి తెలిసిన సమాచారం.

# విదేశీ విద్యార్థులను ఏరివేయడానికి 'ఏఐ'



**అమెరికా:**మెరికాలోని వందలాది మంది అంతర్జాతీయ విద్యార్థులను ట్రంప్ ప్రభుత్వం టార్గెట్ చేస్తోంది. విద్యార్థులకు తమవీసాలు రద్దు చేయబడ్డాయని తెలియజేస్తూ ఇమెయిల్‌లు అందాయి. అంతేకాకుండా హెూమ్ యాప్‌ను ఉపయోగించి స్వ యంగా దేశం విడిచి వెళ్లాలని వారికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో చోటుచేసుకున్న పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు , యూదు వ్యతిరేక కార్యకలాపాలు చేసిన విద్యార్థులను బహిష్కరించేందుకు ఏఐని ట్రంప్ ప్రభుత్వం వాడతోంది. ట్రంప్ పరిపాలన హయాంలో ప్రారంభమైన ఈ విధానం ఇప్పుడు మరింత తీవ్రతరం కావడం ఆందోళన కలిగిస్తోంది.ఈ వ్యవహారంలో మరింత కలవరపరిచే అంశం ఏమిటంటే హమాస్ లేదా ఇతర నిర్దేశిత ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తున్నట్లు కనిపించే విదేశీ విద్యార్థులను గుర్తించి బహిష్కరించడానికి అమెరికా ప్రభుత్వం అత్యాధునికమైన సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులతో పాటు, దేశ వ్యతిరేకంగా పరిగణించబడే సోషల్ మీడియా పోస్ట్‌లను షేర్ చేసిన లేదా లైక్ చేసిన వారికి కూడా ఈ వీసా రద్దు ఇమెయిల్‌లు పంపబడ్డాయి.విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైల్‌లను క్షుణ్ణంగా పరిశీలించడానికి స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎవరైనా విద్యార్థి తమ సోషల్ మీడియా ఖాతాల్లో అభ్యంతరకరమైన సమాచారాన్ని కలిగి ఉన్నట్లు తేలితే, దానిని రికార్డ్ చేయడానికి స్క్రీన్‌షాట్‌లు తీయబడుతున్నాయి. విద్యార్థుల సోషల్ మీడియాను నిరంతరం పర్యవేక్షించడానికి ఉపయోగించడం ఇప్పుడు గోప్యత , వాక్ స్వాతంత్ర్యం వంటి ప్రాథమిక హక్కుల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తోంది.ఈ చర్యను విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది అమెరికా రాజ్యాంగంలోని మొదటి సవరణ ద్వారా పౌరులకు లభించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును స్పష్టంగా ఉల్లంఘిస్తోందంటున్నారు. నిరూపితమైన ముప్పు కలిగిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోకుండా, కేవలం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిని లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థులపై అసమానమైన ప్రభావం చూపుతుందని, వారి రాజకీయ అభిప్రాయాలను నేరంగా పరిగణించే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడం సరైనది కాదని వారు అభిప్రాయపడుతున్నారు.విద్యార్థులు కేవలం తమ అభిప్రాయాలను సోషల్ మీడియాలో వ్యక్తం చేసినందుకు లేదా ఒక నిరసనలో పాల్గొన్నందుకు వారి వీసాలను రద్దు చేయడం అన్యాయమని వారు అంటున్నారు. ఇది అంతర్జాతీయ విద్యార్థులలో భయాన్ని కలిగిస్తుందని, వారు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వెనుకడుగు వేసేలా చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థులకు మాత్రమే ప్రత్యేకంగా వర్తింపజేయడం వివక్షాపూరితమైన చర్యగా చెబుతున్నారు.. అమెరికా పౌరులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి అనుమతించబడినప్పుడు, అదే అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకు విదేశీ విద్యార్థులపై చర్యలు తీసుకోవడం చట్టవిరుద్ధం కావచ్చు. అంతేకాకుండా సాంకేతికతను ఉపయోగించి సోషల్ మీడియాను పర్యవేక్షించడం.. దాని ఆధారంగా వీసాలను రద్దు చేయడం సరైన న్యాయ ప్రక్రియను అనుసరించడం లేదని కొందరు వాదిస్తున్నారు.మొత్తం మీద అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసేందుకు సాంకేతికతను ఉపయోగించడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది గోప్యత, వాక్ స్వాతంత్ర్యం మరియు సమానత్వం వంటి ప్రాథమిక హక్కులకు విరుద్ధమా అనే చర్చ జరుగుతోంది. ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థుల భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. అయితే, ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యతనిచ్చే తప్పదు.

# దేశ విభజన...సోనియా నోట పెద్ద మాట

**న్యూఢిల్లీ :**అఖండ భారతం ఎన్ని విధాలుగా విడిపోయి ఇబ్బంది పడుతున్నదో అందరికీ తెలిసిందే. బ్రిటిష్ వారి రూలింగ్ ఉండగానే 18వ శతాబ్దం మధ్యలోనే ఆఫ్ఘనిస్తాన్ ని వేరు చేశారు. ఇక 1947 నాటికి పాకిస్థాన్ గా ప్రత్యేక దేశం ఏర్పడి భారత్ నుంచి విడిపోయింది. ఈ మధ్యలో సైతం ఖలిస్తాన్ అని ఏవేవో నినాదాలు వినిపించాయి. 90 దశకం తరువాత కాశ్మీర్ భారత్ నుంచి వేరు అవుతుందేమో అన్నంతగా ఉగ్రవాదం అక్కడ తాండవించింది.ఇన్ని బాధలలోనూ దేశం కలిసే ఉంది. సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. అయితే మరోసారి దేశ విభజన అన్న మాటే ఈ దేశ పౌరులు వినలేరు తట్టుకోలేరు. అలాంటిది ఘనమైన చరిత్ర కలిగిన శతాధిక సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ కాలం అధ్యక్షురాలిగా పనించేసిన వారు పదేళ్ళ పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ చైర్ పర్సన్ గా వ్యవహరించిన వారు పాతికేళ్ళ పాటు లోక్ సభ ఎంపీగా ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న సోనియా గాంధీ మాత్రం దేశ విభజన కోసమే వక్ఫ్ బిల్లుని తెచ్చారు అని పెద్ద మాటనే వాడేశారు.నిన్న లోక్



సభలో నెగ్గిన వక్ఫ్ బిల్లు ఈ రోజు రాజ్యసభ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రాజ్యసభకు వచ్చిన సోనియా గాంధీ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు మోడీ నిర్ణయాలు ఈ దేశాన్ని అగాధంలోకి నెడుతున్నాయని ఆమె ఆరోపించారు రాజ్యాంగం అన్నది కాగితాల మీద ఉందని దానిని బుల్డోజ్ చేసుకుంటూ బీజేపీ సాగుతోందని నిందించారు. వక్ఫ్ బిల్లు ఆమోదం అంటే దేశ ప్రజలంతా సిగ్గు పడేలా రాజ్యాంగం పైన దాడి జరిగిందని ఆమె విమర్శించారు.ప్రశాంతంగా ఉన్న భారత సమాజంలో శాశ్వతమైన చీలిక విభజన తీసుకుని వచ్చేందుకు బీజేపీ చేసిన కుటిల ప్రయత్నమే వక్ఫ్ సవరణ బిల్లు అని ఆమె అన్నారు. లోక్ సభలో ఈ బిల్లుని ఆమోదించుకున్నారని ఆక్షేపించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుని కూడా తీసుకుని రావాలని చూడడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని ఆమె అన్నారు.పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చేస్తున్నారని ఆమె మండిపడ్డారు తరచూ గందరగోళం సృష్టించడం ద్వారా విపక్షం నోరు నొక్కేస్తున్నారని అన్నారు. దేశం కోసం న్యాయం కోసం ఎంపీలు అంతా పోరాడాల్సిన సమయం వచ్చిందని ఆమె అన్నారు.ఇదిలా ఉంటే పేద ముస్లిం ల మేలు కోసం వక్ఫ్ సవరణ బిల్లు అని బీజేపీ అంటోంది. అలాగే పెత్తందారులకు చెక్ చెప్పేందుకే అని అంటోంది ఈ దేశంలో అన్ని సంస్థలు వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నదే తమ ఉద్దేశ్యమని చెబుతోంది. మరి దేశ విభజన అన్న సోనియా కామెంట్స్ కి బీజేపీ ఏ విధంగా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది.

# ప్రియుడి మాట విని ముగ్గురు పిల్లలను హతమార్చిన తల్లి



**అమీన్‌పూర్ :**అమీన్‌పూర్ మండలం బీరంగూడలో ఇటీవల ముగ్గురు చిన్నారులు హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసును ఛేదించిన పోలీసులు, పిల్లల తల్లి రజిత, ఆమె ప్రియుడు శివను అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నారనే కారణంతోనే రజిత తన ముగ్గురు పిల్లలను అత్యంత కిరాతకంగా ఊపిరాడకుండా చేసి హత్య చేసిందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, రజిత ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆమెకు తన క్లాస్‌మేట్ అయిన శివతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం అనతికాలంలోనే వివాహేతర సంబంధానికి దారితీసింది. రజిత, శివ నిత్యం చాటింగ్, ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా మాట్లాడుకునేవారు. అంతేకాకుండా, వారు పలుమార్లు రహస్యంగా కలుసుకున్నారు.రజిత భర్త చెన్నయ్య ఆమె కంటే 20 సంవత్సరాలు పెద్దవాడు కావడంతో ఆమెకు అతనిపై అంతగా ఇష్టం ఉండేది కాదు. ఈ కారణంగా వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. శివకు ఇంకా వివాహం కాకపోవడంతో అతడిని పెళ్లి చేసుకుని జీవితాంతం సంతోషంగా ఉండాలని రజిత భావించింది. ఈ విషయాన్ని శివతో చెప్పగా, పిల్లలు లేకుండా ఒంటరిగా వస్తేనే పెళ్లి చేసుకుంటానని శివ స్పష్టం చేశాడు.శివను వివాహం చేసుకోవాలంటే తన ముగ్గురు పిల్లలు - సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)లను అడ్డు తొలగించుకోవాలని రజిత నిర్ణయించుకుంది. మార్చి 28న సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తానని శివకు చెప్పగా, ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అతడు చెప్పాడు. అదే రోజు రాత్రి భర్త చెన్నయ్య భోజనం చేసి రాత్రి 10 గంటలకు ట్యాంకర్‌తో చందానగర్‌కు వెళ్లగా, ఇదే సరైన సమయమని భావించిన రజిత ఒక్కొక్కరిగా తన ముగ్గురు పిల్లల ముక్కు, నోటిపై టవల్‌ను వేసి గట్టిగా అదిమి ఊపిరాడకుండా చేసి చంపింది.పిల్లలను అడ్డు తొలగించుకోవాలని శివ రజితను ప్రోత్సహించాడని, ఆమె అత్యంత కిరాతకంగా వారిని చంపివేసిందని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. నిందితులు ఇద్దరినీ అరెస్టు చేశామని ఆయన వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్, డీఐ రాజు,అధికారులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుంచి సరస్వతి పుష్కరాల ప్రత్యేక రైలు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**సికింద్రాబాద్ :**సరస్వతి పుష్కరాల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశి (వారణాశి) పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. తొమ్మిది రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 8వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూ బాద్, డోర్నకల్




జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో పూరీ- గయ- వారణాశి- అయో ధ్య, ప్రయాగ్రా జ్ ఉన్నాయి. పూరీలో జగన్నాథుడి ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయాలను దర్శించుకో వచ్చు. గయ- విష్ణుపాద ఆలయం, వారణాశి- కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది.అయోధ్యలో చారిత్రాత్మక బాల రాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించే అవకాశం ఉందీ టూర్ ప్యాకేజీ ద్వారా.

# కేకేఆర్ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్.. ప్లేయింగ్ 11తోనే భయపెడుతున్నారు




సన్‌రైజర్స్-కోల్‌కతా జట్ల నడుమ మరికొన్ని గంటల్లో కీలక మ్యాచ్ జరగనుంది. క్యాష్ రిచ్ లీగ్ నయా సీజన్‌లో రెండు టీమ్స్ ఫ్యూచర్ ఎలా ఉండనుందనేది ఈ పోరుతో దాదాపుగా తేలిపోయే చాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ్టి ఫైట్‌లో రెండు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందనేది ఇప్పుడు చూద్దాం..కేకేఆర్-ఎస్ఆర్‌హెచ్.. ఈ రెండు జట్లూ ఇప్పుడు గెలిచి తీరాల్సిన స్థితిలో ఉన్నాయి. ఐపీఎల్ నయా సీజన్ ఇంకా రెండో వారంలోనే ఉంది. కనీసం సగం మ్యాచులు కూడా పూర్తి కాలేదు. కానీ ఈ రెండు జట్ల ఫ్యూచర్ ఏంటనేది ఇవాళ్టి మ్యాచ్‌తో దాదాపుగా క్లారిటీ వచ్చే చాన్స్ ఉంది. ఎందుకంటే అటు కోల్‌కతా, ఇటు సన్‌రైజర్స్ రెండూ పరాజయాలతో డీలాపడ్డాయి. కాబట్టి వీటి మధ్య ఇవాళ జరిగే ఫైట్‌లో గెలిచిన టీమ్.. మరింత కాన్ఫిడెన్స్‌తో తదుపరి మ్యాచుల్లో ఆడుతుంది. అదే ఓడిన టీమ్ ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది. ఈ నేపథ్యంలో డూ ఆర్ డైగా మారిన పోరులో ఎవరి ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..తగ్గేదేలేజిసన్‌రైజర్స్-కోల్‌కతా.. రెండు జట్లూ ఓటములతో డీలాపడినా ప్లేయింగ్ 11 విషయంలో మాత్రం తగ్గేదేలే అంటున్నాయి. ఇరు టీమ్స్‌లో ఉన్న భీకర ఆటగాళ్లను కొనసాగించడం ఖాయమని తెలుస్తోంది. వాళ్లు గనుక క్లిక్ అయితే విజయం ఖాయమనే ఉద్దేశంతోనే ఈ పని చేస్తున్నట్లు సమాచారం. ఆ లెక్కన ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ స్టార్ట్ చేస్తారు. ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్ వరుసగా నంబర్ 3, 4, 5లో బ్యాటింగ్‌కు దిగుతారు. అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్ ఫినిషర్ల రోల్ పోషిస్తారు.బెర్త్ ఫిక్స్‌కమిన్స్, హర్షల్, షమి పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోవడం ఖాయం. గత మ్యాచ్‌లో బంతిని తిప్పేసిన జీషన్ అన్సారీ ప్రధాన స్పిన్నర్‌గా ఆడటం పక్కా. ఇంపాక్ట్ ప్లేయర్‌గా పరిస్థితుల్ని బట్టి ముల్డర్, జంపాలో ఒకర్ని తీసుకోవచ్చు. అటు కేకేఆర్ టీమ్‌లోనూ గత మ్యాచ్‌లో ఆడిన జట్టునే దాదాపుగా కంటిన్యూ చేసే చాన్స్ ఉంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు (అంచనా): క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), సునీల్ నరైన్, అజింక్యా రహానె (కెప్టెన్), అంగ్రిష్ రఘువంశీ, వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, మొయిన్ అలీ, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.ఇంపాక్ట్ ప్లేయర్: వైభవ్ అరోరా.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్ (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహ్మద్ షమి, జీషన్ అన్సారీ.

# కోహ్లీ ఔట్.. స్టార్ యాక్టర్‌పై విరుచుకుపడుతున్న ఫ్యాన్స్



టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ ఇప్పుడు ఓ బాలీవుడ్ స్టార్‌పై గరంగరం అవుతున్నారు. కింగ్‌ను ఎందుకు ఔట్ చేశావంటూ అతడి మీద సీరియస్ అవుతున్నారు. నిన్ను వదిలేదే లేదు.. చూస్కుందాం అంటూ అతడికి వార్నింగ్ ఇస్తున్నారు. కోహ్లీ అభిమానులు బెదిరిస్తోంది మరెవర్నో కాదు.. ప్రముఖ హిందీ నటుడు అర్షద్ వార్సీ. మున్నాభాయ్ ఎంబీబీఎస్ సినిమాతో పాపులర్ అయిన ఈ నటుడికి కింగ్ ఫ్యాన్స్ ధమ్కీ ఇస్తున్నారు. మరి.. అర్షద్ వార్సీ కోహ్లీని ఔట్ చేయడం ఏంటి.. అతడిపై అభిమానులు కారాలు మిరియాలు నూరాల్సిన అవసరం ఏం వచ్చింది.. అనేది ఇప్పుడు చూద్దాం..ఇద్దరూ ఒకటేనా..రాయల్ చాలెంజర్స్ బెంగళూరు-గుజరాత్ టైటాన్స్ మధ్య చిన్నస్వామి స్టేడియంలో గురువారం మ్యాచ్ జరిగింది. ఇందులో జీటీ 8 వికెట్ల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే బెంగళూరు ఇన్నింగ్స్ సమయంలో కోహ్లీ (7)ను గుజరాత్ పేసర్ అర్షద్ ఖాన్ ఔట్ చేశాడు. పుల్ షాట్ ఆడబోయిన విరాట్.. బాల్ ఊహించినంత వేగంగా రాకపోవడం, షాట్ సరిగ్గా కనెక్ట్ కాకపోవడంతో ప్రసిద్ధ్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో చిన్నస్వామి స్టేడియం ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత బౌలర్ అర్షద్‌ను టార్గెట్ చేసిన కోహ్లీ ఫ్యాన్స్.. యాక్టర్ అర్షద్ వార్సీకి మెసేజ్‌లు పంపించారు. అతడి పోస్ట్‌ల కింద కోహ్లీని ఎందుకు ఔశావని ప్రశ్నిస్తూ కామెంట్ల వర్షం కురిపించారు. ఆ అర్షద్, ఈ అర్షద్ ఒక్కరే అనుకొని.. బాలీవుడ్ యాక్టర్‌కు ధమ్కీ ఇచ్చారు. ఈ ఫన్నీ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# కేకేఆర్‌తో కీలక మ్యాచ్.. సన్‌రైజర్స్ గెలుపు దాహం తీరేనా



ఐపీఎల్-2025లో ఇవాళ టగ్ ఆఫ్ వార్ జరగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్-కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య కీలక పోరుకు సర్వం సిద్ధమైంది. రెండు జట్లు పరాజయాల బారి నుంచి బయటపడాలని చూస్తుండటంతో ఇవాళ్టి మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పుడు సక్సెస్ ట్రాక్ గనుక ఎక్కకపోతే సీజన్‌లో వెనుకపడే ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడా ఓడితే తిరిగి బౌన్స్ బ్యాక్ ఇవ్వడం చాలా కష్టం. అందుకే ఈడెన్‌లో విజయఢంకా మోగించాలని అటు కేకేఆర్, ఇటు ఎస్ఆర్‌హెచ్ రెండూ పట్టుదలతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు జట్లలో విజయం ఎవరిదనేది ఇప్పుడు చూద్దాం..కేకేఆర్: ఈ జట్టులో సాలిడ్ బ్యాటర్లతో పాటు క్వాలిటీ ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఓపెనర్ డికాక్ రాజస్థాన్‌తో మ్యాచ్‌లో 97 పరుగులు అద్వితీయ ఇన్నింగ్స్ ఆడాడు. నరైన్, రస్సెల్ రూపంలో బ్యాటింగ్, బౌలింగ్.. రెండింటా ప్రతిభ చూపే ఆల్‌రౌండర్లు ఉన్నారు. బౌలింగ్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ప్రధాన ఆయుధమని చెప్పాలి.ఎస్ఆర్‌హెచ్: సన్‌రైజర్స్ స్ట్రెంగ్త్ బ్యాటింగే. అభిషేక్ దగ్గర నుంచి అనికేత్ వర్మ వరకు సూపర్బ్ బ్యాటర్లు టీమ్‌లో ఉన్నారు. ఏ ముగ్గురు సక్సెస్ అయినా టీమ్ ఈజీగా 200 ప్లస్ స్కోరు సెట్ చేస్తుంది. గత సీజన్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో అదరగొట్టిన క్లాసెన్ నుంచి సేమ్ ఇన్నింగ్స్ కోరుకుంటున్నారు అభిమానులు. బౌలింగ్‌లో కొత్త స్పిన్నర్ జీషన్ అన్సారీ అద్భుతంగా రాణిస్తున్నాడు.బలహీనతజికేకేఆర్: వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్, మనీష్ పాండే బ్యాటింగ్‌లో విఫలమవుతుండటం కోల్‌కతాకు బిగ్ మైనస్‌గా మారింది. రస్సెల్ బ్యాట్ కూడా మోగట్లేదు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే నిలకడగా వికెట్లు తీస్తున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ వీక్‌నెస్‌లు అధిగమించకపోతే టీమ్‌కు కష్టమే.ఎస్ఆర్‌హెచ్: బ్యాటర్లు నిలకడగా పరుగులు చేయలేకపోతున్నారు. ముఖ్యంగా నితీష్ రెడ్డి టచ్‌లోకి రాకపోవడం టీమ్‌కు మైనస్‌గా మారింది. క్లాసెన్, హెడ్ నుంచి కూడా భారీ ఇన్నింగ్స్‌లు బాకీ ఉన్నాయి. బౌలింగ్‌లో షమి దారుణంగా విఫలమవుతున్నాడు. హర్షల్ పటేల్ వికెట్లు తీయలేకపోతున్నాడు. కమిన్స్ కూడా బ్రేక్‌త్రూ అందించలేకపోతున్నాడు.హెడ్ టు హెడ్: ఈ రెండు జట్ల మధ్య ఇప్పటి వరకు 27 మ్యాచులు జరిగాయి. ఇందులో 18 మ్యాచుల్లో కేకేఆర్, 9 మ్యాచుల్లో సన్‌రైజర్స్ నెగ్గాయి.విన్నింగ్ ప్రిడిక్షన్: హెడ్ టు హెడ్ రికార్డుల పరంగా కేకేఆర్‌ది పైచేయిగా ఉంది. కానీ స్ట్రాంగ్ బ్యాటింగ్ పవర్, సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్ రిజల్ట్‌ను శాసించే హిట్టర్లు ఎక్కువగా సన్‌రైజర్స్ గెలుపు ఖాయం.

# గుజరాత్ అదుర్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది

**బెంగళూరు:** ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. డాషింగ్ బ్యాటర్ జోష్ బట్లర్ (39 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 73 నాటౌట్) అజేయ అర్ధ శతకంతోపాటు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సిరాజ్ (3/19) విజృంభించడంతో.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ని చిత్తు చేసింది. తొలుత బెంగళూరు 20 ఓవర్లలో 169/8 స్కోరు చేసింది. లివింగ్‌స్టోన్ (54), జితేష్ శర్మ (33), టిమ్ డేవిడ్ (32) పోరాడారు. సాయి కిశోర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో గుజరాత్ 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి గెలిచింది. సాయి సుదర్శన్ (49) రాణించాడు. హాజెల్‌వుడ్, భువనేశ్వర్ చెరో వికెట్ దక్కించుకొన్నారు.రాణించిన బ్యాటర్లు: బట్లర్ అర్ధ శతకంతో రాణించడంతో.. గుజరాత్ అలవోకగా నెగ్గింది. సుదర్శన్‌తో కలసి రెండో వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన బట్లర్.. రూథర్‌ఫోర్డ్ (30 నాటౌట్)తో కలసి మూడో వికెట్‌కు అజేయంగా 63 పరుగులు జోడించాడు. దీంతో టైటాన్స్ మరో 13 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకొంది. ఛేదనలో ఓపెనర్లు సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (14) తొలి వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యంతో నిలకడైన ఆరంభాన్నిచ్చారు. పవర్‌ప్లేలో గుజరాత్ 42/1 స్కోరు చేసింది. ఐదో ఓవర్లో గిల్ అవుటైన తర్వాత వచ్చిన బట్లర్ తొలుత ఆచితూచి ఆడినా తర్వాత చెలరేగిపోయాడు. అయితే, 13వ ఓవర్‌లో బంతి మార్చడంతో చాలెంజర్స్‌కు బ్రేక్ దక్కింది. అర్ధ శతకానికి పరుగు దూరంలో ఉన్న సుదర్శన్‌ను హాజెల్‌వుడ్ క్యాచవుట్ చేశాడు. కానీ, బట్లర్ 4,6తో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. మరో ఎండ్‌లో రూథర్‌ఫోర్డ్ కూడా ధాటిగా ఆడాడు. విజయానికి 18 బంతుల్లో 20 పరుగులు కావల్సి ఉండగా.. బట్లర్ మూడు సిక్స్‌లతో మ్యాచ్‌ను ముగించాడు.చెలరేగిన సిరాజ్: సిరాజ్ నిప్పులు చెరగడంతో.. పవర్‌ప్లేలోనే మూడు టాపార్డర్ వికెట్లను కోల్పోయిన బెంగళూరు ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన బెంగళూరుకు ఆరంభంలోనే గట్టిదెబ్బ తగిలింది. రెండో ఓవర్‌లోనే ఓపెనర్ కోహ్లీ (7)ని అర్షద్ క్యాచవుట్ చేయగా.. ఆ తర్వాతి ఓవర్‌లో దేవ్‌దత్ పడిక్కల్ (4)ను సిరాజ్ బౌల్డ్ చేసి షాకిచ్చాడు. సిక్స్‌తో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేసిన మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (14)ను కూడా సిరాజ్ పెవిలియన్ చేర్చడంతో.. ఆరు ఓవర్లకు బెంగళూరు 38/3తో కష్టాల్లో పడింది. కెప్టెన్ రజత్ పటీదార్ (12)ను ఇషాంత్ వికెట్ల ముందు దొరకబుచ్చుకొన్నాడు. ఈ దశలో లివింగ్ స్టోన్‌కు జత కలసిన జితేష్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. దీంతో 10 ఓవర్లు ముగిసే సరికి ఆర్‌సీబీ 73/4 స్కోరు చేసింది. కానీ, జితేషను కిశోర్ అవుట్ చేయడంతో..




# కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పేసిన ధవన్.. ఆమెనే ప్రేయసి అంటూ..



టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధవన్ క్రికెట్‌కు దూరమై చాన్నాళ్లు అవుతోంది. అయితే ఇతర విషయాల వల్ల అతడు వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 సమయంలో ధవన్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాడు. విడాకుల తర్వాత ఒంటరిగా ఉంటున్న ఈ సీనియర్ ప్లేయర్.. చాంపియన్స్ ట్రోఫీలో ఓ అందమైన అమ్మాయితో కలసి కనిపించాడు. దీంతో ఆమె అతడి కొత్త గర్ల్‌ఫ్రెండ్ అంటూ రూమర్స్ వినిపించాయి. అయితే ఆ తర్వాత వాళ్లు మళ్లీ జంటగా కనిపించకపోవడంతో వాటికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే తాజాగా దీనిపై ధవన్ హింట్ ఇవ్వడంతో మళ్లీ రూమర్స్ జోరందుకున్నాయి. ఇంతకీ అతడు ఏమన్నాడంటే..నా గర్ల్‌ఫ్రెండ్ తనే..చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల సమయంలో ధవన్ పక్కన ఓ మిస్టరీ గర్ల్ కనిపించింది. ఆమె పేరు సోఫీ షైన్ అని, తనది ఐర్లాండ్ అని వినిపించింది. ధవన్‌తో ఆ అమ్మాయి డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు వినిపించాయి. అయితే దీనిపై అటు ఆ మిస్టరీ గర్ల్ గానీ ఇటు ధవన్ గానీ రియాక్ట్ కాకపోవడం, మళ్లీ ఎక్కడా జంటగా కనిపించకపోవడంతో దీన్ని అంతా మర్చిపోయారు. అయితే తాజాగా తన న్యూ రిలేషన్‌షిప్‌పై ధవన్ ఓపెన్ అయ్యాడు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా అతడు మాట్లాడుతూ.. తాను ఎవరి పేరు తీసుకోబోనని, అయితే ఈ గదిలోని అత్యంత అందమైన అమ్మాయే తన గర్ల్‌ఫ్రెండ్ అని చెప్పాడు.సేమ్ టు సేమ్‌ధవన్ మాటలతో అలర్ట్ అయిన కెమెరామెన్.. ఆ రూ మ్‌లోని ఓ అమ్మాయిపై ఫోకస్ చేయగా.. చాంపియన్స్ ట్రో ఫీలో హల్‌చల్ చేసిన సోఫీలాగే ఉండటంతో ధవన్ తన లవ్ కన్ఫర్మ్ చేశాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ధవన్ ఎక్కడికి వెళ్లినా నయా గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొనే వెళ్తున్నాడని.. దీనిపై రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెడదామనే ఉద్దే శంతోనే ఈ రూమ్‌లో ఉన్న మోస్ట్ బ్యూటిఫుల్ గర్ల్ అంటూ హింట్ ఇచ్చాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అం టున్నారు.

# ఫారం-16 ఉంటేనే ఫైలింగ్ చేయగలమా.. లేకపోతే ఏం చేయాలి

ఈ నెల ఏప్రిల్ 1 నుంచి పన్ను చెల్లింపుదారులు 2025-26 అసెస్‌మెంట్ ఇయర్ కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడం ప్రారంభించారు. ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు వారి యాజమాన్య సంస్థలు ఫారమ్ 16ను అందిస్తాయి. ఇందులో 2024-25 ఆర్థిక సంవత్సరంఉద్యోగులు అందుకున్న జీతం, మూలం వద్ద పన్ను ఇతర కీలక ఆర్థిక సమాచారం ఉంటుంది. దాఖలు ప్రక్రియ ఇప్పటికే మొదలుకావడంతో ఫారం-16 లేదని కొందరు ఉద్యోగులు ఆందోళన చెందుతుంటారు. కానీ, ఉద్యోగులు పారం-16 లేకపోయినా నిశ్చింతంగా ఐటీఆర్ ఫైలింగ్ చేసుకునే ఛాన్స్ ఉంది.ఫారం 16 అంటే ఏమిటి?ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు వారి యాజమాన్య కంపెనీలు ఫారం 16 ను అందిస్తాయి. ఇందులో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగి సంపాదించిన జీతం, టీడీఎస్ వివరాలు, పన్ను మినహాయింపులు ఉంటాయి. ఈ సర్టిఫికేట్ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఉద్యోగుల ఆదాయం, పన్నులకు సంబంధించిన కచ్చితమైన నివేదికే ఫారం-16. కానీ, పన్ను మినహాయింపు పరిమితికి మించి ఆదాయం లేని ఉద్యోగులకు వారు పనిచేసే కంపెనీలు ఫారం-16 ఇవ్వవు. ఉద్యోగి జీతం, పన్ను విధించదగిన ఆదాయం, సెక్షన్ల కింద ఉన్న తగ్గింపుల వివరాలను చూపిస్తుంది. ఎంత ఆదాయానికి పన్ను విధించాలనో లెక్కించేందుకు సహాయపడుతుంది.ఫారం 16 ఎందుకు ముఖ్యం?ఫారం 16 మీ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు ప్రక్రియను సులభతరం చేస్తుంది. అవసరమైన ఆదాయం, పన్ను వివరాలను ఒకే చోట అందిస్తుంది. బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు ఆదాయ రుజువుగా కూడా ఫారం 16ను దీన్ని సమర్పించవచ్చు. ఒకవేళ మీ జీతం నుంచి ఎక్స్ ట్రా కట్ అయితే ఫారం 16 పన్ను వాపసును సజావుగా క్లెయిమ్ చేయడంలో ఉపయోగపడుతుంది.ముందుగా ఆర్థిక సంవత్సరంలో అన్ని నెలల శాలరీ స్లిప్‌లను ఒక చోట చేర్చండి. ఇవి మీ ఆదాయాలు, భత్యాలు, తగ్గింపుల వివరాలను అందిస్తాయి. మీ ఆదాయాన్ని సరిగ్గా నివేదించేందుకు సహాయపడతాయి.జీతం, అలవెన్సులుబోనస్‌లు, పెర్క్‌లను జోడించండి. తర్వాత, పన్ను విధించదగిన ఆదాయాన్ని లెక్కించడానికి ప్రామాణిక తగ్గింపు (రూ. 50,000),వృత్తిపరమైన పన్ను వంటి తగ్గింపులను తీసివేయండి.




# రబాడపై పగబట్టిన బీసీసీఐ.. ఏం పాపం చేశాడని ఈ శిక్ష..



ఐపీఎల్ లేటెస్ట్ ఎడిషన్‌లో వరుసగా రెండో విక్టరీ కొట్టింది గుజరాత్ టైటాన్స్. నిన్న ఆర్సీబీతో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల భారీ తేడాతో విజయం సాధించింది గిల్ సేన. ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో 4వ స్థానానికి ఎగబాకింది జీటీ. ఇదే జోరులో మరిన్ని మ్యాచుల్లో నెగ్గి ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లాలని చూస్తోంది. అయితే అంతా బాగానే ఉన్నా స్టార్ పేసర్ కగిసో రబాడతో గుజరాత్ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. భారత క్రికెట్ బోర్డు ఆదేశాలతో రబాడతో జీటీ ఆడుకుంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..

కావాలనే తప్పించారా..ఆర్సీబీతో మ్యాచ్‌లో రబాడను టీమ్‌లోకి తీసుకోలేదు జీటీ. దీనికి ఆ జట్టు సారథి శుభ్‌మన్ గిల్ చెప్పిన కారణం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల రబాడను ఆడించడం లేదని అన్నాడు. దీంతో లేనిపోని సందేహాలు తలెత్తుతున్నాయి. టోర్నీలో ఆడదామని వచ్చిన ప్లేయర్ బరిలోకి దిగకపోవడానికి పర్సనల్ రీజన్స్ ఏం ఉంటాయా.. అని అంతా ఆలోచనల్లో పడ్డారు. గుజరాత్-ముంబై మధ్య జరిగిన గత మ్యాచ్‌లో రబాడ ఆడాడు. అతడు ఫుల్ ఫిట్‌గా కనిపించాడు. గాయాలేమీ లేవు, పర్సనల్ రీజన్స్ వల్లే ఆడట్లేదని గిల్ అన్నాడు. దీంతో అతడ్ని కావాలనే తప్పించారా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

బీసీసీఐ ఆదేశాలతోనే..ఈ ఐపీఎల్ ఆరంభంలో దాదాపుగా ఆరేడు మ్యాచుల్లో అన్ని జట్లు 200 ప్లస్ స్కోర్లను బాదాయి.

Editor, Printed, Published and Owned by KANDADI MAHENDER REDDY, Flat No.101, USHODAYA TOWERS, IDA Jeedimetla, Quthbullapur Circle, Medchal Malkajgir District PIN : 500047 Phone : 94906 17666 , CHIEF EDITOR : CHINNABABU : 9490617567 RNI No. : Title-Code: - TELTEL12326